# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

## 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి బస్ పాస్ ల కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు విద్యార్థులు పాటించవలసిన సూచనలు:

1. 12 సంవత్సరాల లోపు వయస్సు లేదా 7వ తరగతి వరకు చదివే విద్యార్థులు మరియు 18 సంవత్సరాల లోపు వయస్సు లేదా 10 వ తరగతి చదువుతున్న బాలికలు టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ నుండి దరఖాస్తు ఫారమును డౌన్ లోడ్ చేసుకొని లేదా దగ్గర లో ఉన్న బస్ పాస్ కేంద్రం నుండి దరఖాస్తు ఫారమును తీసుకొని పూరించి సంబంధిత విద్యాసంస్థ యొక్క హెడ్ మాస్టర్ గారి సంతకం మరియు సీల్ వేయించుకుని దగ్గరలోవున్న బస్ పాస్ కేంద్రం కు వెళ్లి ఉచిత బస్ పాస్ లను పొంద వచ్చును.
2. 7వ తరగతి పైన చదివేవిద్యార్థులు బస్ పాస్ కోసం తప్పనిసరిగా ఆన్ లైన్ లో టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ https://online.tsrtcpass.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. పూరించిన దరఖాస్తు ఫారములు సంబంధిత విద్యాసంస్థ పేరు మరియు విద్యాసంస్థ బస్ పాస్ కోడ్ కింద సేవ్ చేయబడతాయి. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసిన తర్వాత విద్యార్థి యొక్క సెల్ ఫోన్ నంబర్ కు సంక్షిప్త సందేశం ద్వారా తెలియజేయబడుతుంది.
3. ఆన్ లైన్ ద్వారా విద్యార్థి బస్ పాస్ కోసం దరఖాస్తు చేసిన తరువాత విద్యాసంస్థ యజమాన్యము చే తన దరఖాస్తు ఫారము ఆర్టీసీకి ఆన్ లైన్ లో ఫార్వర్డ్ చేయబడినది లేనిదీ విద్యాసంస్థ లోనే నిర్ధారించు కోవలెను. అతను / ఆమె కంప్యూటర్ ముద్రిత దరఖాస్తు ఫారము పై ప్రిన్సిపల్ గారి సంతకం మరియు ప్రిన్సిపల్ గారి సీల్ వేయించుకుని , విద్యార్థి బస్ పాస్ పొందే నిర్దిష్ట తేదీన అతను / ఆమె ఎంచుకున్న బస్ పాస్ కేంద్రం కు వెళ్ళవలెను.
4. విద్యాసంస్థ యొక్క హెడ్ మాస్టర్/ ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్స్, ఆ విద్యార్థి ప్రస్తుత విద్యా సంవత్సరం లో చదువుతున్నదీ లేనిదీ తదితర వివరాలను సరి చూసుకుని, వివరాలన్నీ సరైనవని నిర్ధారించుకొనిన తర్వాత మాత్రమే దరఖాస్తు ఫారమును ఆర్టీసీకి ఆన్ లైన్ లో https://mis.tsrtcpass.in ద్వారా ఫార్వర్డ్ చేయాలి. ఆ తదుపరి మాత్రమే సదరు విద్యార్థికి వారు ఎంచుకున్న బస్ పాస్ కేంద్రం లో పాస్ జారీ చేయబడుతుంది.



Scanned with CamScanner

5. బస్ పాస్ కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసే విద్యార్థులు వారు చదివే ప్రైవేట్ విద్యాసంస్థ బస్ పాస్ కోడ్ కోసం అడ్మినిస్ట్రేటివ్ ఫీజు చెల్లించినదీ లేనిదీ నిర్ధారించుకోవలెను.

6. <u>అడ్మినిస్ట్రేటివ్ ఫీజు చెల్లించిన ప్రైవేట్ విద్యాసంస్థ లకు చెందిన విద్యార్థుల కు మాత్రమే బస్ పాసులు ఇవ్వబడును.</u>

7. ప్రభుత్వ మరియు ఎయిడెడ్ విద్యాసంస్థలు అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించకుండా మినహాయించబడ్డాయి.

8. బస్సు పాస్ కోసం దరఖాస్తు చేసే విద్యార్థి ఫుల్ టైం కోర్స్ రెగ్యులర్ విధానం లో చదువుతూ ఉండాలి. దూర విద్యా విధానంలో చదువుతున్న విద్యార్థులు స్టూడెంట్ బస్సు పాస్ పొందుటకు అనర్హులు.

9. సి.బి.యస్.ఈ, ఐ.సి.యస్.ఈ మరియు ఐఎస్ సి సిలబస్ తో XI మరియు XII తరగతి చదువుతున్న విద్యార్థులు మరియు ఇతర బోర్డు ల లో చదివిన విద్యార్థులు "పాసెస్ ఫర్ స్కూల్ చిల్డ్రన్ (ఎస్ఎస్సీ, సీబీయస్ఈ, ఐసీయస్ఈ మరియు ఐఎస్ సి)" **("Passes for School Students (SSC, CBSE, ICSE, ISC)")** లింక్ ద్వారా స్టూడెంట్ బస్ పాస్ లు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి.

10. విద్యార్థి బస్ పాస్ కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు ఎటువంటి తప్పులు లేకుండా పేరు, అడ్రసు, పుట్టిన తేదీ, విద్యాసంస్థ పేరు, చదివే కోర్సు, విద్యాసంస్థ కు కేటాయించ బడిన బస్ పాస్ కోడ్ మొదలగు వివరాలను సవివరంగా నమోదు చేయాలి.

11. విద్యార్థులు లేటెస్ట్ పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటో ను అప్ లోడ్ చేయవలెను. (విద్యా సంస్థ ID Card పై గల పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటో అయితే మరీ మంచిది). ఫోటో పొడవు 4.5 సెం.మీ మరియు ఫోటో వెడల్పు 3.5 సెం.మీ ఉండాలి. ఫోటో సైజు 100 కెబి మించకుండా ఉండాలి. ఫోటో * .జెపిజి ఫార్మాట్ లో ఉండాలి. (గమనిక: సెల్ఫీ ఫోటోలు మరియు గ్రూప్ ఫోటోలు ను కలిగి ఉన్న దరఖాస్తులు తిరస్కరించబడతాయి) .



Scanned with CamScanner

12.విద్యార్థి అర్హత కలిగిన పాస్ మాత్రమే ఎంచుకోవాలి. ఉదా: సబర్బన్ పరిధులకు వెలుపల ఉన్న విద్యా సంస్థలలో చదివే విద్యార్థులు కేవలం విద్యార్థి గ్రేటర్ హైదరాబాద్ పాస్ లేదా విద్యార్థి డిస్ట్రిక్ట్ రూట్ పాస్ మాత్రమే ఎంచుకోవాలి.

13. సాయంత్రం వేళ నడపబడే కళాశాల లో చదువుతున్న విద్యార్థులు నిరుద్యోగ సర్టిఫికేటును సమర్పించాలి.

14.స్టైపెండ్ లేదా ఫెలోషిప్ తీసుకుంటున్న విద్యార్థులు స్టూడెంట్ బస్సు పాస్ పొందుటకు అనర్హులు.

15.35 సంవత్సరాలు నిండిన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న విద్యార్థులు స్టూడెంట్ బస్సు పాస్ పొందుటకు అనర్హులు.

16.ఫ్రీ ( సిటీ & డిస్ట్రిక్ట్ ), రూట్ ( సిటీ & డిస్ట్రిక్ట్ ) పాసులు తీసుకునే విద్యార్థులు బస్సు పాస్ రూట్ ను నివాస స్థలం చిరునామా నుండి విద్యాసంస్థ చిరునామాకు మాత్రమే నమోదు చేసి బస్ పాస్ ను తీసుకోవాలి. ఆర్ టి సి బస్సులు నడిచే రూట్ లో మాత్రమే పాసులు ఇవ్వబడును.

17. 12 సంవత్సరాల లోపు వయస్సు లేదా 7వ తరగతి వరకు చదివే విద్యార్థులు మరియు 18 సంవత్సరాల లోపు వయస్సు లేదా 10 వ తరగతి చదువుతున్న బాలికలు మాత్రమే ఈ విద్యా సంవత్సరం 2020-21 నందు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కోసం అర్హులు . ఈ ఫ్రీ పాస్ లు ఈ సంవత్సరం 15 - జూన్ - 2022 నుండి 30 - సెప్టెంబర్ - 2022 వరకు జారీ చేయబడతాయి.

18.బస్ పాస్ కౌంటర్ ను వదిలి వెళ్ళేముందు తప్పనిసరిగా మీకిచ్చిన టికెట్ పై టికెట్ యొక్క ఎడమ పైభాగము వైపు ఉన్న ప్రీ ప్రింటెడ్ టికెట్ నెంబర్ మరియు టికెట్ యొక్క కుడి ఎగువ భాగము వైపు గల కంప్యూటర్ ద్వారా ప్రింట్ చేయబడిన ప్రీ ప్రింటెడ్ టికెట్ నెంబర్ ఒకటి అయినదీ లేనిదీ సరి చూసుకోవడం తోపాటు తమ పేరు కూడా ముద్రితమైనదీ లేనిదీ చూసుకోవలెను. ఏదైనా తేడా ఉన్నయెడల అట్టి టికెట్ ను అప్పుడే తిరస్కరించ వలెను.



Scanned with CamScanner

19.ఒకసారి ఐడి మరియు టిక్కెట్ (బస్ పాస్ ) జారీ చేయబడిన తరువాత, రద్దు చేయబడవు, బదిలీ చేయబడదు మరియు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ డబ్బులు తిరిగి ఇవ్వబడవు.

20.విద్యార్థి నమోదు చేసిన వ్యక్తిగత వివరాలు, ఎస్ఎస్‌సీ వివరాలు, విద్యాసంస్థ మరియు కోర్సు వివరాలు సరైనవై ఉండాలి. ఎవరైనా విద్యార్థి బస్ పాస్ పొందే అర్హత లేకుండా, వివరాలు నమోదు చేసి బస్ పాస్ తీసుకున్నట్లయితే, అతని/ఆమె పై తీసుకునే క్రమశిక్షణా చర్యలలో భాగంగా బస్ పాస్ ను జప్తు చేయడమే కాకుండా టిఎస్ఆర్టీసీ నష్టపోయిన మొత్తాన్ని వసూలు చేయడం తో పాటు, అతని/ఆమె పై చీటింగ్ కేసును బుక్ చేయడం జరుగుతుంది.

21.బస్ పాస్ లు తీసుకునే విద్యార్థులు ఈ క్రింద తెలియజేయబడిన బస్ పాస్ కేంద్రాల్లో వారు ఎంచుకున్న కేంద్రం లో బస్ పాసులు పొంద వచ్చును.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | అబిడ్స్ | 11 | ఘట్ కేసర్ | 21 | లోతుకుంట | 31 | ఈంపా బాద్ |
| 2 | అఫ్జల్ గంజ్ | 12 | హాయత్ నగర్ | 22 | మేడ్చల్ | 32 | ఎస్ ఆర్ నగర్ |
| 3 | ఆరాంఘర్ | 13 | ఇబ్రహీం పట్నం | 23 | మెహదీపట్నం | 33 | షాపూర్ నగర్ |
| 4 | బాలానగర్ | 14 | జేబీఎస్ | 24 | మిధాని | 34 | సుచిత్ర |
| 5 | సీబీఎస | 15 | కాచిగూడ | 25 | మొయినాబాద్ | 35 | తార్నాక |
| 6 | దార్మినార్ | 16 | కోఠి టెర్మినల్ | 26 | ఎన్ జి ఓ కాలనీ | 36 | తుక్కుగూడ |
| 7 | దిల్ సుఖ్ నగర్ | 17 | కేపీహెచ్ బీ | 27 | పఠాన్ చెరు | 37 | ఉప్పల్ |
| 8 | ఈ సి ఐ ఎల్ x రోడ | 18 | కూకట్ పల్లి బస్సు స్టేషన్ | 28 | రేతిఫైలు-సికింద్రాబాద్ | 38 | ఉప్పల్ x రోడ్స్ |
| 9 | ఫారుఖ్ నగర్ | 19 | ఎల్ బి నగర్ | 29 | రిసాలా బజార్ | 39 | వనస్థలిపురం |
| 10 | జిహెచ్ఎంసి హెడ ఆఫీస | 20 | లింగంపల్లి | 30 | సనత్ నగర్ | 40 | ఉమెన్స్ కాలేజ్, కోఠి |

ఇ. యాదగిరి

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

గ్రేటర్ హైదరాబాద్ జోన్

టిఎస్ఆర్టీసీ



Scanned with CamScanner